శ్రీ ర స్తు.

నా నా ర్థ ని ఘ ం టు వు

శ్రీసీతారామసోమయాజి ప్రణీతము



చె న్న పు రి

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే

ప్ర క టి త ము.

1959.

 [*Price Rs.* **0—25 np.**

పద్యకావ్యములు

	ప్రతి 1-కి రూ.	అ.
...పరీక్ష, సాంధ్రితాత్పర్యము ...	0	6
...గనాథరామాయణము, ద్విపద ...	6	0
...ఘువపాండవీయము, సటీక ...	4	0
...జశేఖరవిలాసము ...	1	0
...జయోగసారము, ద్విపద ...	0	8
...ధికాసాంత్వనము, ముద్దుపళనికృతము ...	1	8
...మచంద్రోపాఖ్యానము ...	2	8
...మరాజీయము ...	0	12
...క్మిణీకల్యాణము, సటీక ...	0	10
...క్మిణీపరిణయము ...	1	0
...క్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము ...	2	0
...ంకావిజయము (రావణదమ్మీయము) సటీక	2	8
...సుచరిత్ర, సటీక ...	10	0
...సిష్ఠజనకసంవాదము ...	0	12
...మనపురాణము ...	6	0
...సిష్ఠరామాయణము, ద్విపద ...	1	4
...ష్ణుపురాణము ...	5	0
...ష్ణుమాయానాటకము, చింతలపూడి యల్లనార్యుడు ...	4	0
...వేకసింధువు, కొండనార్యప్రణీతము ...	1	8

శ్రీ ర స్తు.

నా నా ర్థ ని ఘం టు వు

శ్రీసీతారామసోమయాజి ప్రణీతము



చె న్న పు రి :

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్ర క టి త ము.

1959.

 [*Price Rs.* 0—25 *n*

నానార్థ నిఘంటువు

అజ మనఁగ బ్రహ్మ విష్ణువు
నజ మనఁగా శివుఁడు గౌరి యాత్మయు నర్థిన్
అజ మనఁగ నిలుపు మెలపును
నజ మనఁగా మేఁకమూఁక యాఁకస మయ్యెన్. 5

అధమ మనఁ దక్కు వగుటయు
నధమం బన దిక్కు వాక్కు నాలస్యంబున్
అధమ మనఁ జంద్రుఁ డురియును
నధమము కొఱగానిచేత నాత్మయు నయ్యెన్. 6

అధీష్ట మనఁగాఁ జక్రము
సధీష్ట మనఁగాను దెగయు నగ్నియుఁ బురువున్
నధీష్ట మనఁగా నూరును
నధీష్ట మనఁగాను వేశ్య యంగడి యయ్యెన్. 7

అనుబంధ మనఁగఁ బ్రస్తుతి
యనుబంధ మనంగ శిశువు నాయువు నయ్యెన్
అనుబంధ మనఁగఁ బ్రకృతియు
ననుబంధ మనంగ వరవు డదియును నయ్యెన్. 8

ఆత్మ యనఁ బుద్ధి ధైర్యము
నాత్మ యనన్ నిజము గమనమాధారమునున్
ఆత్మ యన దేహ మున్నతి
యాత్మ యన న్నభమువార్ధియశ్వము నయ్యెన్. 9

నా నా ర్థ ని ఘం టు వు

క. ఆతంచన మనఁ గనుటయు
నాతంచన మనఁగ మూర్ఛ హోరము తమమున్
ఆతంచన మనఁ బుల్లన
యాతంచన మనఁగ వాన యమితమునయ్యెన్.

క. ఆక్రంద మనఁగ మ్రోఁతయు
నాక్రందం బనఁగ నేడు పతిభయమునగున్
ఆక్రంద మనఁగ వేఁడుట
యాక్రందం బనఁగఁ బతీ యశ్వము నయ్యెన్

క. అబ్ధ మనఁ గొండకోదమయు
నబ్దం బన బయలు మొయిలు నంబర మినుఁడున్
అబ్ధ మనవానపురువును
నబ్ధం బన నొక్కయేఁడు నరఘుడియయ్యెన్. 12

క. అభిమాన మనఁగ గర్వము
నభిమానము జ్ఞానమును నహంకారంబున్
అభిమాన మనఁగ స్నేహము
నభిమాన మనంగ మహిమ యభివృద్ధి యగున్.

క. అర్జునము వన్నె తెలుపును
నర్జున మన మద్ది పయిఁడి యజుఁడున్ శివుఁడున్
అర్జున మనఁగా జిల్లేడు
నర్జున మనఁగాను మంత్ర మంజన మయ్యెన్. 14

అబ్జం బనఁగా శంఖము
నబ్జం బన గంగ శివుఁడు నమృతము బయలున్
అబ్జం బన సిరి చంద్రుఁడు
నబ్జం బన ముఖము నగ్ని హ స్తము విషమున్.

అవ్య క్త మనఁగ విష్ణువు
నవ్య క్తం బనఁగ సింహ మగ్నియు లేడిన్
అవ్య క్త మనఁగ నింద్రుఁడు
నవ్య క్త మనంగ సత్య మంబుధి యయ్యెన్. 16

ఈ గనఁగ సూది కప్పెర
యీ గనఁగాఁ జిల్కముక్కు నిందిరవిభుఁడున్
ఈ గన నీవియు భోగము
నీగన సుర వెల్లపాము నిభకుంభంబున్. 17

కమల మన విష్ణు చామర
కమలం బన నజుఁడు హరుఁడు కంధరపతియున్
కమల మన జముఁడు ననలము
కమలం బన భ్రమరి నెమలి కౌస్తుభమణియున్.

కరుణ యన గళము నశ్వము
కరుణ యనన్ వెలయు ర క్త కాయము కృపయున్
గరుణ యన వరుణదేశము
కరుణ యనం దథ్య మొరులఁగాచుట యయ్యెన్.

క. కామియన రతియుఁ గోరిక
కామియనఁగ మరుఁడు మాకు కలహంసయునుఁ
కామి యనఁ దెలుపు నగ్నియుఁ
గామి యనఁగ నొక్కరమణి గాడిద యయ్యెన్

క. కామ మన నిచ్ఛజననము
కామంబన నదియు నిధియు గానము మీనుఁ
గామ మనఁ బుట్టు టధికము
కామంబనఁగా విధూళికాముఁడునయ్యెన్. 2

ఆ. కుక్క పేరు గుడియు గురుభామ యందురు
కుక్క చక్రఘటము కుంభ మగును
కుక్క కడుపు ముడుపు కుశదర్భనయనంబు
కుక్క డొక్క వేశ్యకులము రండ. 2

ఆ. కొండపేరు లక్ష్మి కొమరొప్పబంగారు
కొండపేరు యిల్లు కొండ గొడుగు... 2

క. ఖగ మనఁగ బాణ మర్థియు
ఖగ మింద్రుం డగ్ని పాము కప్పయుఁ బక్షిఁ
ఖగ మనఁగ భానుఁ డశ్వము
ఖగ మనఁగా బాంధవుండు కచ్ఛపమయ్యెన్. 24

క. గజ మనఁగ నింద్ర చంద్రులు
గజ మనఁగా గంగ తుంగ గణపతి శివుఁడుఁ

నానార్థనిఘంటువు

గజ మనఁగ రేల తంగేడు
గజ మనఁగాఁ గరియు పాము కమలాకరమున్.

. గంధం బనఁ గ్రోధించుట
గంధము నుత్సాహ మొప్పు గప్పుర మగరున్
గంధ మనఁ గుసుమసారము
గంధం బన మేని తావి గంధమునయ్యెన్. 23

క. గంధర్వ మనఁగ గరుఁడుఁడు
గంధర్వం బనఁగఁ బక్షి కలహంస యునున్
గంధర్వ మనఁగ లావుక
గంధర్వ మనంగఁ బెండ్లి కలహము నయ్యెన్. 27

క. గుణ మనఁగ సత్యసంపద
గుణ మనఁగా రమణి వింటికొప్పును నారిన్
గుణ మనఁగ ద్రవ్య మిచ్చుట
గుణ మనఁగా ధైర్య మాది గుణిమును నయ్యెన్.

క. కాకము ఫణి కర్కటకము
కాకము గృధ్రంబు మొసలి కరి సూకరమున్
కాకము గాడిద భూతము
కాకము నీలంబు కుసుమ కాంచనఫలమున్. 29

క. కేకన కొక్కెర వృషభము
కేకన హరుఁ డాటవెలఁది కేకన మృగమున్

కేకన నాదమయూరము
కేకన యూథంబు మొసలి కేర్పడఁ జెల్లున్.

క. గోపాలుఁడు సహదేవుఁడు
గోపాలుఁడు గొల్ల చల్ల గోవును జదువున్
గోపాలుఁడు భూపాలుఁడు
గోపాలుఁడు శివుఁడు మఱియుఁ గృష్ణుండయ్యెన్

క. గోవింద మనఁగ సరసము
గోవిందం బనఁగ దొడ్డి గొల్లఁడు గిరియున్
గోవింద మనఁగ విష్ణువు
గోవిందం బనఁగఁ బిల్లఁగ్రోవియు నయ్యెన్.

శా. గోశబ్దంబు వహించు వేదయువతీ
క్షోణీధనుర్ధీసుతా,
శ్లేశక్లేశివర ప్రశాంతఘుస
గాంగేయ ధ్వజిభ్రూవదా,
వేశప్రాసవిధానఫేనరసనా
ప్రీడాదృఢస్థానమై,
యీశప్రాజ్ఞులకైన నుత్తరము
నే నిత్తున్ నిఘంటావళిన్. 3

క. గర్భ మన నిల్లు ముంగిలి
గర్భం బన వాన మొయిలు కడుపును నడుపున్

గర్భ మన భువియు దివియును
గర్భం బన మేఁక మూఁక గర్భము నయ్యెన్. 34

గ్రామ మన శబ్ద మధికము
గ్రామం బనఁ బోగు వేగు కణుదురు తెల్పన్
గ్రామ మన వెదురు కదుపును
గ్రామం బన నూరు నునికి కయ్యెను నయ్యెన్.

గుల్మ మన బెదరు నెమకయు
గుల్మం బన స్వాతివాన గూటము నుబ్బున్
గుల్మ మన వేరు వెండ్రుక
గుల్మం బన గృహము రోగగుల్మం బయ్యెన్. 36

ఘట మనఁగఁ గల్లుకడవయు
ఘట మనఁగా రాశి దోసి (?(గండూషంబున్
ఘట మనఁగ మణి యగస్త్యుఁడు
ఘట మనఁగా దారి విల్లు గాలికిఁ జెల్లున్. 37

ఘన మనఁగ వాద్య భేదము
ఘన మనఁగాఁ బెద్ద మొయిలు గట్టియుఁ బోడవున్
ఘన మనఁగఁ బాట వచనము
ఘన మనఁగాఁ బోకమ్రాను కరిమొద వయ్యెన్.

ఘనఘన మనఁగా భూతియు
ఘనము ఘనం బనఁగ నీడు కయ్యము భూమిన్

నా నా ర్థ ని ఘం టు వు

ఘనఘన మనఁగా మొసలియు
ఘనఘన మన చెక్కమ్రాకు కరిమెడ యయ్యె

కం. ఘృత మనఁగ నెయ్యి నీళ్లును
ఘృత మనఁగాఁ బాలుకల్లు గుగ్గిల మిసుముఁ
ఘృత మనఁగఁ దేనె నెత్తురు
ఘృత మన సంసారసుఖము కుంజరమయ్యెన్.

కం. చింప రన శివుఁడు హరియును
చింపర యన నాభి విషము చింతకుఁ జెల్లుఁ
చింపర యన స్త్రీయధరము
చింపర యన సురలు వనము జీవన మయ్యెన్.

కం. జీవనము వనము మేఘము
జీవన మన నెలవు పెండ్లి శ్రీహరి శివుఁడుఁ
జీవనము నీరు మరుతము
జీవన మన్నంబు విషము శేషుఁడు బ్రతుకున్.1

కం. జీమూత మనఁగ మేఘము
జీమూతం బనఁగఁ గొండ సెలయేఱు నగుఁ
జీమూత మనఁగ శంఖము
జీమూతం బనఁగ మిన్ను చెలిమియునయ్యెన్.1

కం. డింభ మన శివుఁడు శిశువును
డింభ మనఁ దుఃఖ మగరు తేనెయు దవ్వుఁ

డింభ మన నూరు ముక్తియు
డింభ మనం దిలక మిడుట దీవియు నయ్యెన్. 44

తార్క్ష్యం బనఁగా గుఱ్ఱము
తార్క్ష్యం బనఁ బక్షి కుక్షి తగరును నగరుఁ
దార్క్ష్యం బనఁ నాగరుడుఁడు
తార్క్ష్యం బన బాణతతియుఁ దపసియు నయ్యెన్.

తపసి యన వేదవిదుఁడును
దపసి యనఁ దుఃఖపడుట దానము నాజ్ఞఁ
దపసి య న శూరు యతియును
దపసి యనం గార్యవాది దానము నయ్యెఁ. 47

తార లన నుడుగణంబులు
తారలు ముత్యాలు కుసుమ తాంబూలంబుఁ
దారలు దెలినక్షతములు
తారలు వజ్రాలు నఖము దంతము లయ్యెన్. 47

నాభి యన శంఖభేదము
నాభి యనఁ మృగమదంబు నలసత పగయుఁ
నాభి యన విషము రంధ్రము
నాభి యనఁ గళము ఫలము నాభియు నయ్యెన్.

తను వనఁగఁ దోలు దేహము
తను వనఁగా బ్రహ్మ హరియు ధారాధరముఁ

దను వనఁగ బుద్ధి పురుషుఁడు
తను వనఁగాఁ జక్ర మిసుఁడు తాపసి యయ్యెన్.

క. దుందుభన భేరి తమ్మెట
దుందుభి యనఁగాను గావితోలును డోలున్
దుందుభి యన రాక్షసుఁడును [నయ్యెన్
దుందుభి యన హరియుఁ దంష్ట్రి దోషము

క. దోమ యనఁ బర్వతంబును
దోమనఁగాఁ గంపతోడుగు తుషగంజాయున్
దో మనఁగ దుక్కిచిక్కుడు
దో మనఁగా భామచన్ను దోయియు నయ్యెన్.

క. నాగనఁగఁ బంచకంబును
నాగనఁగాఁ గొండ గజము నాలుక రమణిన్
నాగనఁగ దుక్కి చిక్కుడు
నాగనఁగా నారిచన్ను నాగము నయ్యెన్. 5

క. నిగమ మనఁ దెలుపు నంగడి
నిగమం బనఁ బట్టణంబు నిందయు బొందిన్
నిగమ మనఁ గడయు వలయము
నిగమం బన బ్రహ్మవాణి నీడయు నయ్యెన్. 6

క. నైగమ మనఁగాఁ గోమటి
నైగమ మనఁగాను గౌను నందియు భూమిన్

నైగమ మనఁగా రాజును
నైగమ మనఁగాను నడక నక్కయు నయ్యెన్.54

న్యగ్రోధ మనఁగఁ బాము
న్యగ్రోధం బనఁగఁ దేలు నల్లయుఁబొత్తుఁ
న్యగ్రోధ మనఁగ మఱ్ఱియు
న్యగ్రోధం బనఁగ బార నడచుట యయ్యెన్. 55

పద్మ మన శివుని కెంజడ
బద్మం బన జపము తపము బంధన మయ్యెఁ
పద్మ మన రాణివాసము
పద్మం బనఁ బద్మజుండు భానుఁడు గజమున్. 56

పరిధి యన నగ్నిసమిధలు
పరిధి యనఁ భూరుహంబు పరివేషంబుఁ
బరిధి యన వెన్ను నడుమును
బరిధి యనన్నాయుధంబు బంధన మగు న్యన్. 57

పరిమాణ మనఁగ నెఱుకయుఁ
బరిమాణం బనఁగ బంచభాషయు సిరియుఁ
బరిమాణ మనఁగ శాస్త్రము
పరిమాణ మనంగఁ గొలత ప్రస్తుత మయ్యెన్.58

పర్ణ మన నాకు మోదుగు
పర్ణం బన నిల్లు చవికె పద్మము దలముఁ

నానార్థనిఘంటువు

బర్ణ మన నొక్కరేయును
బర్ణం బనఁ బత్ర మశ్వబలమును నయ్యెన్.

క. ప్లవంగ మనఁగాఁ గోఁతియుఁ
బ్లవంగ మనఁగాను బోయపల్లెయు నయ్యెన్
బ్లవంగ మనఁగాఁ గప్పయుఁ
బ్లవంగ మనన్ దుర్వివాదపర్వత మయ్యెన్.

క. పరాక్రమ మనఁగ నీటును
పరాక్రమం బనఁగ లావు పైనము కృపయున్
పరాక్రమ మనఁగ శక్తియుఁ
బరాక్రమ మనంగఁ గాడు భైరవుఁ డయ్యెన్.

క. ప్రథమ మనఁ దుదయు మొదలును
బ్రథమంబనజగముఖ్యజము బ్రాహ్మణుఁడయ్యెన్
బ్రథమ మన ముఖ్య మనుటకు
బ్రథమంబనఁ జిలుక ముక్కు భామయు నయ్యెన్

క. పద మనఁగ నెఱుక నిలుకడ
పద మనఁగా నొక్కరూపు పనిచేయుటయున్
బద మనఁగఁ బుడమి యడుగుట
పదమనఁగా నడుగు మోక్షపదమును నయ్యెన్.

క. ప్రసిద్ధ మనఁగా నిజమును
బ్రసిద్ధ మనఁగాను ఖ్యాతి బలమును జలమున్

ప్రసిద్ధ మనఁగా ధర్మము
ప్రసిద్ధమనఁగాను గొడుగు భారము నయ్యెన్. 64

ప్రామాణ (?) మనఁగ నెఱుకయు
బ్రామాణం బనఁగ మంచిపాటయు మేలున్
బ్రామాణ మనఁగ శాస్త్రము
ప్రామాణం బనఁగఁ గొలఁది ప్రస్తుతమయ్యెన్. 65

ప్రాసాద మనఁగఁ గరుణయుఁ
బ్రాసాదం బనఁగ తెలుపు పచ్చయు నయ్యెన్
బ్రాసాద మనఁగ శుభమును
బ్రాసాదం బనఁగ రాజభవనము నయ్యెన్. 66

పుండరీక మనఁగఁ బులియును వెలఁగును
బుండరీకముతెమ్మి పుట్టుపాప
పుండరీకముగొడుగు పురుహూతుగజమును
పుండరీకము బ్రహ్మపునుక జలధి. 67

బకము పెట్లు గ్రోవి బడబాగ్ని తప మండ్రు
బకము తోఁటదొడ్డి కసులవాఁడు
బకము బ్రహ్మ విష్ణు భానుఁడు నింద్రుఁడు
బకము మేడ తరువు బకము మెఱపు. 68

బ్రహ్మ మన వేద మగ్నియు
బ్రహ్మము పరమార్థసుఖము భాతియుబుద్ధిన్

బ్రహ్మ మనఁ దపము సేయుట
బ్రహ్మం బన బ్రాహ్మణుండు బ్రహ్మయు నయ్యెన్.

క. భూతి యన గౌరి వసుమతి
భూతియు నైశ్వర్యపదము భుక్తియు ముక్తిన్
భూతి యన లక్ష్మి సంపద
భూతి యనన్ మెప్పు ఖ్యాతిభూతియు నయ్యెన్

క. భూత మనఁ దగవు సత్యము
భూతం బన నల్ప మొక్కబుద్ధియుఁ దనువున్
భూతమనఁ బంచవిషయము
భూతం బనఁగొండగొత్తిభువియును నయ్యెన్. 7

క. భీష్మ మన విక్రమంబును
భీష్మము పంచేంద్రియములు బిగియించుటయున్
భీష్మ మనఁ దడవు సేయుట
భీష్మం బన నక్షవర్ణ బీజము లయ్యెన్. 7

క. భోగ మనఁ బాముపడగయు
భోగం బన సుఖము కీర్తిపొందుట మానున్
భోగ మనఁ దపము భవనము
భోగం బన మేనమామ పుత్త్రుఁడు నయ్యెన్. 7

క. భానుఁ డన నగ్ని కిరణము
భానుఁ డనన్ శశియు రవియు బ్రాయపువరుఁడున్

భానుఁ డన భూమి యుగకము
భానుం డనఁ గసవుదిబ్బ బల్లియు నయ్యెన్. 74

మధు వనఁగ జైత్రమాసము
మధు వనఁగా నిక్షురసము మారెడుపండ్లున్
మధు వనఁగఁ గల్లు నేయియు
మధు వనఁగా లవణు తండ్రి మన్మథుఁ డయ్యెన్.

ముసలము ఫణిసూకరమును
ముసలము తిలయోగి భోగి ముష్టియు ముష్టిన్
ముసలము శివుచే ఢక్కయు
ముసలము రోకలి యసాధ్యమునకున్ జెల్లున్.

మృదు వనఁగఁ బాడివైరము
మృదు వనఁగాఁ గప్ప మెఱపు ముచ్చట వృద్ధిన్
మృదు వనఁగ సన్న మధికము [న్.
మృదువనఁగాఁ గ్రొత్తదనము మురహరుఁ డయ్యె

నిధన మన కులము కొండయు
నిధనం బన రాజరమణి నీలగళుండున్
నిధన మన నెమలి నెత్తురు
నిధనం బన చాపధనము నేర్పును నయ్యెన్. 78

యోగ మన యుక్త్యుపాయము
యోగం బన వేగువాఁడు యుద్ధభూమిన్

నానార్థ నిఘంటువు

యోగ మనఁ జిత్తవృత్తియు
యోగ మనఁగ జాతకర్మ యుత్తముఁడయ్యెన్.

క. రణ మనఁగ రాజభూమియు
రణ మన యుద్ధంబు వేద రమణియు ఖేరుల్
రణ మనఁగఁ దమ్మటమ్మును
రణ మనఁగా మ్రోఁత వింత రభసమునయ్యెన్.

క. రస మనఁగ మోవివాక్కును
రస మన నధరామృతంబు రసమన నీరుఁగ
రస మనఁగ యౌవనాంగన
రస మనఁగాఁ దల్లి శిశువు రస మనఁబరఁగున్.

క. రక్త మనఁ బాలు నీళ్లును
రక్తం బన మెదడు నెముక రాజీవంబుఁగ
రక్త మన మీను మేఘము
రక్తం బన నాకసంబు రక్తము నయ్యెన్. 8

క. రత్న మన భూమి కంబళి
రత్నం బనఁగాను బిదప రాయియు గిరియుఁగ
రత్న మన రాజరమణియు
రత్న మనఁగ ఫణియు మణియు అంపము నయ్యెన్

క. రామ యన ముగురుమూర్తులు
రామ యనఁగ నలుపు తెలుపు రమ్యము నయ్యెఁగ

రామయన వరుఁడు నగరును
రామ యన నొక్కరమణి రాజును నయ్యెన్.

లాంఛన మనఁగా దోషము
లాంఛన మనఁగాను కీర్తి లక్షణ మహిమల్
లాంఛన మనఁగా నామము
లాంఛమనఁ జంద్రులోని లాంఛనమయ్యెన్. 85

వన మనఁగ నీళ్లు నడవియు
వన మనఁగా భయములేమి వాహినియునగుల్
వన మనఁగఁ బులియు గోడుగును
వన మనఁగాఁ బరిమళంబు వన్నెయు నయ్యెన్.86

వజ్ర మన భూమి యుదకము
వజ్రం బనఁ బిడుగు రశ్మి వాక్కును నమరుల్
వజ్ర మన స్వర్గ మెముకయు
వజ్రం బన సాయకంబు వజ్రము నయ్యెన్. 87

వాహిని సేనాముఖమును
వాహిని యన నదియు నిసుక వాచాశుద్ధిన్
వాహిని భారతి బ్రహ్మయు
వాహిని యన నాకసంబు వార్తయు నయ్యెన్.

వ్యామోచ మనఁగ నగ్నియు
వ్యామోచ మనంగ శక్తి వెన్నెల నినుఁడున్

వ్యామోచ మనఁగ నజ్జను
వ్యామోచ మనంగఁ దెలుపు వేదము నయ్యెన్;

క. విధు వనఁగ ననిలుఁ డనలుఁడు
విధు విష్ణుఁడు యక్షపతియు విశ్వము నయ్యెన్
విధు వనఁగఁ జంద్ర సూర్యులు
విధు వనఁగా నిష్టసఖుఁడు విద్యయు నయ్యెన్.

క. వృత్తాంత మనఁగఁ బ్రస్తుతి
వృత్తాంత మనంగఁ గ్రొత్తయూరును యేరున్
వృత్తాంత మనఁగ నుపమయు
వృత్తాంతం బనఁగ వార్త విభవము నయ్యెన్.

క. వేదమన నాలుశాస్త్రము
వేదం బన నాల్గుకులము వేల్పులు శివుఁడున్
వేద మన భూమి యుదకము
వేదం బనఁ జదువు నాతి వేదము నయ్యెన్. 9

క. వేద యన నొక్క-నాలుగు
వేద యనన్ వీతిహోత్రవిభుసుంగవియున్
వేద యన విప్రసభయును
వేద యనన్ బ్రహ్మాహ్వయము వేదము లయ్యెన్

క. వాజి యన గరుడఁ డశ్వము
వాజి యన న్నంపకోల వెన్నెలపులుఁగున్

వాజి యన నిజము నర్థము
వాజి యనఁ బక్షియు నడవి వర్ణము నయ్యెన్.

వామ మన నొప్పు వట్రువ
వామం బనఁగా విరోధి డాపల సతియున్ (?)
వామ మన నడుగు వన్నియ
వామం బన నొక్క పక్షి వర్షము నయ్యెన్. 96

విరోచన మనఁగ నగ్నియు
విరోచనం బనఁగ శశియు వెన్నెల నినుఁడున్
విరోచన మనఁగఁ దెలుపును
విరోచన మనఁగఁ బక్షి వేగము నయ్యెన్. 97

విటపి యన వెదురు కుంభము
విటపి యనన్ మ్రాఁకు కొండ విస్తారమునున్
విటపి యనఁ బాము కూర్మము
విటపి యన న్నావు కప్ప వేదము నయ్యెన్. 98

విభవ మనఁగాను నాసయు
విభవ మనంగాను మంచివేషము కీర్తుల్
విభవ మనంగా రూపును
విభవ మనన్ సుందరంబు వెలఁదియు నయ్యెన్.

శంభుఁ డన బ్రహ్మ భారతి [డుకున్
శంభుఁడనన్ హరియు హరుఁడు శంఖము కొ

శంభుఁ డన ధనువు నిరువును
శంభుఁ డన స్నుషమ ధరణిసఖ మొదవయ్యెన్.

క. శ్యామ యన నలుపు తెలుపును
శ్యామ యనన్ పచ్చదనము శంభుఁడు మునులున్
శ్యామ యన దొరయు దొంగయు
శ్యామ యన నొప్పినట్టి శైశవమయ్యెన్. 101

క. శక్తి యన లావుగజమును
శక్తియనన్ గుణమునభము శశియునుహరియున్
శక్తి యన వేలుమునియును
శక్తి యనన్ గణము పాము శాంతము నయ్యెన్.

క. శ్రుతి యనఁగఁ జదువు శాస్త్రము
శ్రుతి యనఁగా వేద మొప్పు జుంటేఁగ యగున్
శ్రుతి యనఁగ బ్రహ్మ బాపఁడు [నయ్యెన్.
శ్రుతి యనఁగాఁ జెలిమియు శుభము సూత్రము

క. శాలింతం బన నెలుకయు
శాలింతం బనఁ బ్రసాద శైత్యము భూమిన్
శాలింత మనఁగ రజమును
శాలింతం బనఁగ పుణ్య సమృశము నయ్యెన్. 104

క. శిఖి యనఁగ నగ్ని నైఋతి
శిఖి యనఁగా శివుఁడు నెమలి చిచ్చరకోలన్

శిఖి యనఁగఁ గొండ గోత్రయు
శిఖి యనఁగాఁ గోడిపుంజు శేషుం డయ్యెన్. 105

క. శుద్ధ మనః బల్లువిద్యయు
శుద్ధ మనన్ దేవి యజుఁడు శునకము పామున్
శుద్ధ మన జాలు వాక్కును
శుద్ధం బన నూరినట్లు సున్నం బయ్యెన్. 106

క. షట్పద మనఁగాఁ దుమ్మెద
షట్పద మన నరక యొలుక చంజము(?) భవుఁడున్
షట్పదము రాజు మేలును
షట్పద మన నలుక బ్రహ్మసఖుఁడును నయ్యెన్.

క. సత్వ మన సాధు నిజమును
సత్వం బన కలిమి బలిమి జగడము పొత్తున్
సత్వ మన నుతియు దెలివియు
సత్వం బన యముఁడు నినుమః సర్పం బయ్యెన్.

క. స్వర్గ మన నాకసంబును
స్వర్గం బన నాకలోకసభయును వృష్టిన్
స్వర్గ మన నిజము వితరణ
స్వర్గం బన గంగిగోవు స్వర్గం బయ్యెన్. 109

క. సంస్కృతము లక్షణోక్తియు
సంస్కృత మనఁగృతియుగతియుసర్వముభూమిన్

నానార్థ నిఘంటువు

సంస్కృతము చెడనిపదవియు
సంస్కృత మనఁ బత్తి పండు సత్కృతియయ్యెన్

క. సాధన మనఁగాఁ జెప్పుట
సాధన మనఁగాను నర్థి సగమును సుఖమున్
సాధన మనఁగా నాఁకలి
సాధన మనఁగాను బిరుదుచెమటయు నయ్యెన్

క. సారంగము రథసారథి
సారంగమనంగ లేడి సరసీరుహమున్
సారంగ మతివ యనలుఁడు
సారంగము దంతి చిలుక షట్పద మయ్యెదన్.11

క. సద్వృత్తు నెఱుక యుద్ధము
సద్వృత్తు భయంబు గోత్రసరణియుఁ దెరువున్
సద్వృత్తు నిజము భాషణ
సద్వృత్తన నాత్మ పుణ్యసదృశం బయ్యెన్. 11

క. సుధ యనఁగఁ బాలు విద్యయు
సుధ యనఁగాఁ జవుడుచెఱకు సోముఁడు పామున్
సుధ యనఁగ బాలమ్రాఁకును
సుధ యనఁగా నూరినట్టి సున్నము నయ్యెన్.11

నా నా ర్థ ని ఘ ం టు వు

సురభి యన సంది రావియు
సురభియనఁ మేఁక మొదవు సులభము జలముఁ
సురభి యన నాఁడ యేనుఁగు
సురభి యనం గామధేను చోద్యం బయ్యెఁ.

సభ యనఁ బదుగురు గూడుట
సభ యనఁగా సాధుగణము సత్య మొకండుఁ
సభ యనఁగ జలధి మిన్నును
సభ యన నవఖండభూమి సారము నయ్యెఁ.

స్తోమ మనఁ బరుపు తలగడ
స్తోమం బనఁ గొప్ప కప్ప దొడ్డియు మందఁ
స్తోమ మన మృదువు మధువును
స్తోమం బన దివ్యమంత్ర గుణమును నయ్యెఁ.

స్యామ మనఁగ రోమనిద్రలు
స్యామ మనఁగా రాత్రి పగలు చొపష్టియునుఁ
స్యామ మనఁ గూఁతురు బుడుతఁడు
స్యామ మనఁబదియాఱునేండ్లసతియును నయ్యెఁ.

సూక్ష్మ మన మోక్షవిద్యయు
సూక్ష్మం బనఁగాను మిన్ను సుప్తియుఁ దెలుపుఁ

సూక్ష్మ మన నించుకించుక
సూక్ష్మం బన విమల మధికశుద్ధియు నయ్యెన్.

క. స్థాణు వన కొడుకు కొక్కెర
స్థాణువు గిరి తెరువు నంది స్తంభముపందుల్
స్థాణు వన హరియు హరుఁడును
స్థాణువనంగజముపుండు తండ్రియు నయ్యెన్.

క. సుత యనఁగఁ గొడుకు కూఁతురు
సుత యనఁగాఁ బర్వతంబు శుభముఁ నభముఁ
సుత యనఁగ రాజరమణియు [న్.
సుత యనఁగాఁ జంద్రుఁ డగ్ని సుతయనఁపరగు

క. హరి యింద్ర చంద్ర సూర్యుఁడు
హరి గుఱ్ఱము పాము కప్ప హరి విష్ణువునుఁ
హరి యముఁడు లేడి కోఁడియు
హరి సింహం బనఁగఁ బరగు నవనీస్థలిలోన్. 122

క. హరిణ మన లేడి యుఱ్ఱియు
హరిణంబన తెలుపునలుపు హరియునుహరుఁడుఁ
హరిణ మనఁగాను మిడుతయు
హరిణం బనఁ బర్వతంబు నంచయునయ్యెన్. 123

[illegible]. హాయనమన నయము గాలము
హాయనం బన బలము బుద్ధి యాలస్యంబుఁ
హాయనమన నిడుపువాయువు
హాయనంబనఁగాను పక్షియు నశ్వం బయ్యెన్.

[illegible]. హిరణ్య మనఁగాఁ బైడియు [నయ్యెఁ
హిరణ్య మనఁగ వెండి యినుము నిసుకయు
హిరణ్య మనఁగాఁ బొటయు
హిరణ్య మనగాను జవ్వడు నీశుం డయ్యెన్. 125

[illegible]. హీన మనఁగఁ దక్కువయును
హీనం బనఁగాను గీర్తిహింసయు నవ్వఁ
హీన మన విధియు దుఃఖము
హీనం బనఁగాఁ దుపారమింద్రుఁడు నయ్యెన్.

[illegible]. హేమం బనఁ గరి మకరము
హేమం బనఁ బర్వతంబు హేమము పసిఁడిఁ
హేమ మన బ్రహ్మదేవుఁడు
హేమం బన నుదయకాల ముష్మైత్త యగున్.

[illegible]. హేతి యన నినుఁడు రాక్షసి
హేతి యనఁ రశ్మిభస్మ మింద్రుఁడు శశియున్.
హేతి యన దంటు మంటయు
హేతి యనఁ ఆయుధంబు హేతువు నయ్యెన్.

క. ఋణ మనఁగ జన్న మమవస
ఋణమనగా వేద మొక్క సంజ్ఞయు బుతువుల్
ఋణ మనఁగ నాలవ ర్తన
ఋణమనఁగాఁ బఁడుగయును ఋణమునునయ్యెన్.

(అసంపూర్ణము)

గద్యము. ఇతి శ్రీరామచంద్రకృపాకలితకవితా వ్యసహాయధురీణ భారద్వాజ గోత్రపవిత్ర బుధా రాధనవిరాజిసీతారామసోమయాజిప్రణీతం బైన ఆంధ్రశబ్దనానార్థనిఘంటువు నన్నది సర్వంబును నేకా శ్వాసము.

ఇతి నిఘంటుస్సమాప్తః

చెన్నపురి : 'శ్రీరామా' ప్రెస్సున ముద్రితము—1959.

పద్య కావ్యములు

		ప్రతి 1-కి రూ.	అ.
అచ్చ తెనుఁగురామాయణము	...	2	8
అనంతునిఛందము, (ఛందోదర్పణము)	...	2	0
అనిరుద్ధచరిత్రము, అబ్బయామాత్యునిది	...	1	0
అనుభవసారము, పాలకురికి సోమనాథ ప్రణీతము		1	0
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	8
ఆముక్తమాల్యద, (విష్ణుచిత్తీయము) సటీక	...	3	8
ఆంజనేయదండకము, హనుమద్దండకము	..	0	4
అన్యవాదకోలాహలము, ద్విపద, లఘుటీక	...	1	12
ఆంధ్రమహాభారతము:—			
ఆదిపర్వము, టీక (పాతది)	..	8	0
ఆదిపంచకము	...	11	8
యుద్ధపంచకము, స్త్రీపర్వం	...	7	8
శాంతిసప్తకము	...	7	8
ఆరణ్యపర్వము	...	4	0
భీష్మద్రోణపర్వములు	...	4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...	4	0
శాంతిపర్వము	...	4	0
అనుశాసనిక అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	4	0
ఆనందరంగరాట్ఛందము, మూలము	...	2	8
ఆంధ్రనామసంగ్రహము, మూలము	...	0	4
,, టీకతో	...	0	10
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	1	4
కవికంఠోక్తి	...	0	4

కవిజనాశ్రయము	...	1	
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవి	...	1	
కవిజనరంజనము	...	0	1
కళాపూర్ణోదయము, సూరనార్యునిది	...	4	
డిటో టీకతో	...	6	
కవిగజాంకుశము	...	0	
క్రీడాభిరామము, శ్రీవల్లభరాయప్రణీతం	...	1	
గయోపాఖ్యానము, ద్విపద (కృష్ణార్జునసంవాదము) గోపమంత్రిది	...	0	[illegible]
గణికాగుణప్రవర్తనతారావళి	...	0	[illegible]
ఛందోదర్పణము (అనంతునిఛందస్సు)	...	2	[illegible]
జైమినిభారతము	...	2	[illegible]
తెనుఁగుసమస్యలు	...	0	4
దసరాపద్యములు	...	0	[illegible]
దేశింగురాజుకథ (జంగంకథ)	...	0	[illegible]
ధనాభిరామము	...	0	12
ధ్రువోపాఖ్యానము, సటీక	...	0	12
నలోపాఖ్యానము, సటీక		0	12
నలచరిత్ర, ద్విపద, క్యాలికోబైండు	...	2	4
నాచికేతోపాఖ్యానము, మల్లికార్జునకవి	...	1	0
నిర్వచనోత్తరరామాయణము	...	2	8
నిరంకుశోపాఖ్యానము	...	0	12
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము	...	0	6
నీలాసుందరీపరిణయము	...	0	12
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రగడది	...	2	8

	ప్రతి 1-కి	రూ. అ.
[illegible] ...	2	8
[illegible]త్యము ...	2	8
[illegible]ము ...	3	8
[illegible] ...	2	0
[illegible]ము, ద్విపద, తాళ్లపాక తిరువేంగళ [illegible]ము ...	2	8
[illegible]ము, చిన్నసైజు ...	1	8
,, సాంధ్రటీకాతాత్పర్యము ...	5	0
బ్రహ్మోత్తరఖండము ...	3	0
పద్మపురాణము, ద్విపద, చిన్నసైజు ...	4	8
బిల్హణీయము ...	1	4
బేరీజుపద్యములు ...	0	4
భగవద్గీతా కందార్థములు ...	1	4
భారతసావిత్రి ...	0	2
భీమేశ్వరపురాణము శ్రీనాథునిది ...	3	0
భోగినీదండకము ...	0	4
భోజరాజీ[illegible], అనంతామాత్యకృతము ...	4	0
మల్లభూపాలీయము, నీతిశతకము, ఎలకూచి బాల సరస్వతిది, వేదము లక్ష్మీనారాయణశాస్త్రి టీకతో	1	8
మార్కండేయపురాణము, మారనకృతము ...	4	0
మొల్లరామాయణము ...	1	8
యయాతిచరిత్ర, పొన్నగంటి తెలగనార్య...	2	0
డిటో అకొండి వ్యాసమూర్తిగారిది ...	0	3

గు [illegible]శాస్త్రులు అండు సన్స్,
[illegible] ఎస్ప్లనేడ్ చెన్నపురి. 1.

	ప్రతి 1-కి రూ.	అ.
విజయవిలాసము ...	1	8
,, ఖులుసు వేంకటరమణయ్యగారి టీకతో	3	8
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది ...	0	6
వీరభద్రవిజయము, పోతనది ...	2	8
వేమనపద్యములు 1500 పద్యములు ...	1	8
,, బ్రౌనుదొరగారి ఇంగ్లీషుతో ...	2	8
,, (2728) చిన్నసైజు ...	3	8
,, (2728) ఆంధ్రతాత్పర్యముతో ...	7	8
వేమనశతకము ,, ...	0	4
వైజయంతీవిలాసము ...	1	0
శకుంతలాపరిణయము, కృష్ణకవి ...	1	0
శతకంఠరామాయణము ...	2	0
శశాంకవిజయము (తారాశశాంకవిజయము)	2	8
శశిరేఖాపరిణయము, అప్పకవి ...	1	8
శివలీలావిలాసము, కూచిమంచి తిమ్మకవి ...	0	12
శుకసప్తతి, కదిరీపతికృతము ...	3	0
శృంగారనైషధము, శ్రీనాథకవి ...	3	0
శృంగారశాకుంతలము, పినవీరభద్రకవి ...	2	8
శేషధర్మము, తామరపల్లి తిమ్మయ్య ...	1	8
సమీరకుమారవిజయము ...	2	[illegible]
సహస్రకంఠరామాయణము ...	1	8
సప్తమస్కంధము, ప్రహ్లాదచరిత్ర ...	0	12
సీతారామరామాయణము ...	1	8
సుదక్షిణాపరిణయము, తెనాలి అన్నయ్య ...	1	8

నిఘంటువులు

ప్రతి 1-కి రూ. అ.

వావిళ్ల నిఘంటువు (అ-ఔ వఱకు) I సంపుటము 10 0

డిట్టో (క-ఝ వఱకు) II ... 12 0

డిట్టో (ట-వ) III ... 10

డిట్టో (శ-క్ష) IV ... అచ్చగుచున్న

శబ్దార్థచంద్రిక. శ్రీమహాకాళి సుబ్బారాయకృత
ఆంధ్రనిఘంటువు ... 10

లఘుశబ్దార్థచంద్రిక ... 6

Sankaranarayana's Telugu English-
Dictionary (తెనుగుపదములకు ఇంగ్లీషు
అర్థముగలది) అచ్చు

Sankaranarayana's English-Telugu
Dictionary. (ఇంగ్లీషుపదములకు తెనుగు
అర్థముగలది) ... అచ్చు

English-Telugu Pocket Dictionary
ఇంగ్లీషు తెనుగు పాకెట్టుడిక్షనరి ... 5

శ్రీవేంకటేశాంధ్రము, పద్యనిఘంటువు ... 0

ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబ
నిఘంటువు, టీక, అకారాద్యనుక్రమణికతో 2 0

సంస్కృతాంధ్రనిఘంటువు (సంస్కృతపదములకు
తెనుగు అర్థముగలది) ... 5 0

సంస్కృత - తమిళ నిఘంటువు ... 4 0

త్రికాండశేషము, సటీక ... 2 8

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

పోస్టుబాక్సు 1372. 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి—1.